

19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 19 ఫిబ్రవరి 2025



## హిందువుల ఐక్యతే ఛత్రపతి శివాజీ జీవిత సందేశం

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 19 :** హిందువుల ఐక్యతే ఛత్రపతి శివాజీ జీవిత సందేశమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. హిందూ రాజ్య స్థాపన కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం జీవితాంతం పాటుపడిన మహనీయుడు శివాజీ అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కరీంనగర్ లోని తన కార్యాలయంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డితో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలోని ముఖ్యాంశాలు...శివాజీ మహారాజ్ జీవితం నుండి మనం స్ఫూర్తి పొందాల్సిన ప్రధాన అంశం హిందూ ఐక్యత. హిందువులందరూ సంఘటితంగా లేకపోతే ఎట్లాంటి ప్రమాదాలు వస్తాయనేది ఆ రోజే శివాజీ చెప్పిండు. హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు ఆనాటి నుండి ఈనాటి దాకా జరుగుతూనే ఉన్నయ్. శివాజీ మహారాజ్ చరిత్ర మీ అందరికీ తెలుసు. శివాజీ మహారాజ్ అందరిలాంటి మామూలు రాజు కాదు. అందరి రాజవంశీయుల్లాగే వారసత్వంతో సింహాసనం మీద కూర్చోలేదు.

మొఘల్స్ చక్రవర్తులు ఆనాడు మత దురహంకారంతో భరతమాత మీద, హిందూ ధర్మం మీద దాడులు చేస్తుంటే ఎదిరించిన వీరుడు శివాజీ.తల్లి జిజియా బాయి, గురువు బాటలో నడిచిన శివాజీ హిందూ ధర్మ రక్షణ కోసం తన చివరి శ్వాస వరకు పోరాడారు. తన 17వ ఏటనే యుద్ధ భూమిలోకి అడుగుపెట్టి శత్రువులను చీల్చి చెండాడిన యోధుడు. ఔరంగజేబుకు చుక్కలు చూపించి హిందూ రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు. శివాజీ మహారాజ్ చరిత్ర నుండి నేటి తరం స్ఫూర్తి పొందాల్సిన అంశాలెన్నో ఉన్నాయి. శివాజీ మహారాజ్ స్ఫూర్తితో మనమంతా ఐక్యంగా ఉండాలె. హిందువులంతా ఐక్యంగా ఉండటమే శివాజీ మహారాజ్ కు నిజమైన నివాళి. వర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జెండా ఎగరేస్తుండగా అనుకోకుండా కరెంట్ వైర్లను తాకి నిప్పు రవ్వలు చెలరేగడడంతో ప్రశాంత్ అనే యువకుడు మరణించడంపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రశాంత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటనలో గాయడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు.

### ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కాంగ్రెస్ శ్రేణులకు ప్రభుత్వ విప్ అడ్లూరి పిలుపు



**చురకలు విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 19 :** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ గా కాంగ్రెస్ బలపరిచిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి గెలుపుకోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలనిప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ పిలుపునిచ్చా రు.బుధవారం మండల కేంద్రం వెల్గటూర్ వివిఎస్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన పట్టభద్రులు,కాంగ్రె స్ శ్రేణులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలోఆయన పాల్గొని మాట్లాడారు.రేవంత్ రెడ్డి సీఎం నేతృత్వంలో జరిగే మొదటి ఎలక్షన్ అయినందున బీజేపీ, బి ఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంకుదుర్చుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఓడించి కాంగ్రెస్ ప్రతిష్ట దిగజార్చటానికి ప్రయత్నిస్తున్నందున ఈ ఎన్నిక ను ఆశామాషిగా తీసుకోవద్దని, కాంగ్రెస్ అధిష్టానం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం గెలుపే లక్షంగా నరేందర్ రెడ్డి ని ఎన్నికల బరిలో నిలిపిందని దీన్నిదృష్టిలోపెట్టుకొ ని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి పట్ట భద్ర ఓటరును కలిసి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించేలాకృషిచేయాలని కోరారు.కేంద్రంలోని బీజేపీ,గత బిఆర్ఎస్ రాష్ట్రాన్నిపదేళ్లపాటు ఏలినప్పటికి నిరుద్యోగయువత ను పట్టించుకోలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత 56 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిం దని,విద్యా,ఉద్యోగులవిషయంలోపలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించినట్లు ప్రభుత్వ విప్ అడ్లూరి స్పష్టం చేశారు.నరేందర్ రెడ్డి ని ఎమ్మెల్సీగాగెలిపించుకుం టే మరిన్ని సమస్యలపరిష్కారం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 27 న జరిగే ఎమ్మెల్సీఎన్నిక ను కాంగ్రెస్ శ్రేణులుప్రతిస్థాత్మకం గా తీసుకొని ప్రభుత్వం అమలు

-2లో

## ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు పకడ్బంది ఏర్పాట్లు

- పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ
- కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 19 :** వచ్చే నెలలో నిర్వహించనున్న ఇంటర్ పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.ఇంటర్ పదవ తరగతి పరీక్షల నిర్వహణపై బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈసారి ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుండి ఇంటర్ పరీక్షల పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. చీఫ్ సూపరిండెంట్ మినహా ఎవరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని తెలిపారు. ప్రశ్నపత్రాలను కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు.పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నేపథ్యంలో పరీక్షలు జరిగే తేదీల్లో ప్రత్యేక బస్సులను నడపాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్ష వేళల్లో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. సమయానికి పరీక్ష కేంద్రానికి చేరేలా ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూడాలని పోలీసులను కోరారు. వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 5 నుండి 22 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయని అన్నారు. ప్రథమ సంవత్సరం 17799, ద్వితీయ సంవత్సరానికి 17763 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. మొత్తం 58 సెంటర్లు ఏర్పాటు చేశామని కరీంనగర్లో 37 సెంటర్లు ఉన్నాయని అన్నారు.జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు మాట్లాడుతూ వచ్చే నెల

-2లో

### కాంగ్రెస్ అభ్యర్థి

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకుందాం

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 19 :** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపుకు కలిసికట్టుగా కృషి చేయాలి అని క్రమ సంఖ్య రెండులో నరేందర్ రెడ్డి కి మొదటి ఓటు ప్రాధాన్యతగా ఇవ్వాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పట్టభద్రులను కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కాల్వశ్రీరాంపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, పట్టభద్రులతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు.కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో బుధవారం రోజున కేజీఎన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలా బాద్,- కరీంనగర్ పట్టభద్రుల నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఓదెల మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గురించి దిశా నిర్దేశం చేసి పట్టభద్రులంతా అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని సూచించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి

-2లో

## రేగుంట పాఠశాలకు దాతల సాకారం.

-చురకలు కథనానికి స్పందన

-దిగొచ్చిన సంబంధింత అధికారులు



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 19 :** రేగుంట పాఠశాలలో మధ్యాహ్న భోజన బంద్ శీర్షికకు విశేష స్పందన లభించింది. బుధవారం చురకలు దిన పత్రికలో ప్రచురితమైన శీర్షికకు సంబంధిత అధికార యంత్రాంగం దిగొచ్చింది. విద్యార్థుల మౌళిక వసతుల్లో భాగంగా మంచినీటికి సౌకర్యాన్ని బీజేపీ ఐటీ సెల్ కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ బండారి వెంకటేశం ముందుకొచ్చారు. మండల విద్యాధికారి పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం బంద్ చేయడానికి గల కారణాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొన్నారు. అలాగే ఐసీడీఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ పాఠశాలలోని మధ్యాన్న భోజన నిర్వహకులతో, విద్యార్థులతో మాట్లాడి పలు అంశాలను జిల్లా ఉన్నతాధికారులకు నివేధికను పంపుతామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం వహించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడం గమనార్హం. కాగా మధ్యాహ్న భోజన నిర్వహకులపై, ఉపాధ్యాయులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సంబంధిత మండల విద్యాధికారికి ఫోన్ ద్వారా సంప్రదించగా అందుబాటులోకి రాకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి బీర్ పూర్ ఫిబ్రవరి 19:** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండల కేంద్రంలోని. తుంగూర్ గ్రామంలో బుధవారం నాడు చత్రపతి శివాజీ జయంతి,పురస్కరించుకొని తుంగూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయ అర్చకులు వోద్దిపర్తి మధుకూమార్ చార్యులు. శ్రీ కృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓగుల అజయ్. మహారాజ్ శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. మధు కూమార్ చార్యులు శ్రీ కృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓగుల అజయ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్, అఖండ భారత సామ్రాజ్యమే లక్ష్యంగా మొగల్ చక్రవర్తులను ఎదిరించి పోరాడిన యోధుడు చత్రపతి శివాజీ, శౌర్యానికి ప్రతిరూపమని చత్రపతి శివాజీ, అడుగుజాడల్లో యువత పయనించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బి జే పి మండల అధ్యక్షులు ఆడపు నర్సయ్య. విశ్వహిందూ పరిషత్ భజరంగ్ ధళ్ మండల అధ్యాక్షులు. బండారి రవి కూమార్. కంధి భీమన్న. ఘర్షకుర్తి రమేష్. శ్రీ కృష్ణ ఫౌండేషన్ సభ్యులు విశ్వహిందూ పరిషత్ భజరంగ్ ధళ్ సభ్యులు మండల పరిధిలోని మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి మల్లన్న జాత్వరలో ప్రభుత్వ విప్ అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 19:** జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం మరేడుపల్లి గ్రామం లో బుధవారం జరిగిన అంబటి మల్లన్న జాతర ఉత్సవంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అడ్లూరికి ఘన స్వాగతం పలికి శాలువాకప్పి సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీగా నరెందర్ రెడ్డి

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి....** చేస్తున్న వివిధపథకాలు,అభివృ ద్ధి కార్యక్రమాలనుపట్టభద్రులకు వివరించి నరేంద్రరెడ్డికిమొదటి ప్రాదాన్యత ఓటువేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 21న ధర్మపురిలో నిర్వహిం చే ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పట్టభద్రులుఅధిక సంఖ్యలో పాల్గొనాలని,ఈసమా వేశంలో మంత్రులు,శ్రీధర్ బాబు, పొన్నంప్రభాకర్,ఎమ్మెల్సీఅభ్యర్థి నరేందర్ రెడ్డి పాల్గొంటారని తెలి పారు.తాను ఎమ్మెల్యేగాగెలిచిన నుండి ప్రజల్లోనే ఉంటూసమస్య ల పరిష్కారం కోసం పాటుపడు తున్న విషయాన్ని గుర్తుచేస్తూ, నరేందర్ రెడ్డి ని ఎమ్మెల్సీగా గెలిపించి తనకు మరింత బలా న్ని చేకూర్చాలని అడ్లూరిలక్ష్మన్ కుమార్ పట్టభద్ర ఓటర్లను కోరా రు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్ పర్సన్ గోపిక రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు టి,శైలందర్ రెడ్డి,వైస్ చైర్మన్ తిరుపతి,మాజీ సర్పచ్ మురళి గౌడ్,డైరెక్టర్ లు ప్రవీణ్,శ్రీనివాస్, రమేష్,శ్రీకాంత్ రావు,సందీప్ రెడ్డి,ఉదయ్, నరేష్, వెంకటేష్, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అభ్యర్థి

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకుందాం

**మొదటి పేజీ తరువాయి....** నరేందర్ రెడ్డి కరపత్రాన్ని స్థానిక నాయకులతో, పట్టభద్రులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణా రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రతి ఒక్క పట్టభద్రునికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సదయ్య, ఎండీ మునీర్,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు, ఎండి సజ్జు, దొంకిన మొగిలి పనాస మల్లయ్య రావి సదానందం పనాస మల్లయ్య ఆరెల్లి రమేష్, కొత్తూరు ముండయ్య, మాదాసి సతీష్, ఈద సత్యనారాయణ ,గాజుల మోహన్, జిన్న రామచంద్రన్ రెడ్డి, బంగారు రమేష్ ,దేవేందర్రావు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు,కార్యకర్తలు, పట్టభద్రులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు ఆధారంగా పత్తి కొనుగోలు చేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 19.** ఆధార్ కార్డు ఆధారంగా పత్తి కొనుగోలు చేయాలని పెద్దపల్లి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కోరారు. మంచిర్యాల జిల్లాలో పత్తి కొనుగోళ్ల జాప్యంపై ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో వివేక్ వెంకటస్వామి, వంశీకృష్ణ మాట్లాడారు. ఆన్లైన్ సర్వర్ డౌన్ నేపథ్యంలో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆధార్ కార్డు మీ అన్యువల్ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని వారు కిషన్ రెడ్డిని కోరారు. కిషన్ రెడ్డి వారి విన్నపాన్ని సానుకూలంగా స్పందించి కేంద్ర టాక్స్ టైల్ మినిస్టర్ సిసిఐ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సి అండ్ ఎండి లలిత్ కుమార్ తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానన్నారు.

## లక్ష్మి నర్సింహా స్వామి హుండీ లెక్కింపు



**చురకలు విలేకరి బీర్ పూర్ ఫిబ్రవరి 19:** బీర్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ముగిశాయి. బుధవారం స్వామివారికి ఏకాదశ కలశ స్నపన తిరుమంజనం"ప్రత్యేక పూజలు నిర్వహించి. హుండీ లెక్కింపు చేశారు. హుండీ ద్వారా 13,69,163 టికెట్ల ద్వారా. 5,54,362, టెండర్ల ద్వారా. 7,10,000, మొత్తం ఆదాయం 26,33,525, వచ్చింది. గత సంవత్సరం కంటే రూ. 26,806 ఎక్కువ వచ్చింది. మరియు మిశ్రమ బంగారం 06 గ్రాములు , మిశ్రమ వెండి 01 కిలో 280 గ్రాములు , విదేశి నోట్స్ 20 రాబడినది. లెక్కింపులో కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, దేవాదాయ శాఖ జగిత్యాల జిల్లా పరిశీలకులు, ఎం రాజమౌళి. కే డి సి సి జిల్లా మెంబర్ ముప్పాల రామచందర్ రావు.మాజీ ఎంపీపీ మసర్తీ రమేష్, మాజీ ఆలయ చైర్మన్ ఎనగంటి సామ్రాట్, నేరెళ్ల సుమన్. మాజీ సర్పంచ్ శిల్ప రమేష్. మాజీ సర్పంచ్ శ్రీమతి జితేందర్. అర్చకులు వోద్దిపర్తి పెద్ద సంతోష్, చిన్న సంతోష్, మధుకుమా రాచార్యులు, లక్ష్మణాచా ర్యులు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, తిరుమల సేవా గ్రూప్ ఇంచార్జి ఏ.రవీందర్ మరియు సభ్యులు దేవస్థానం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ఇంటర్, పదవ తరగతి

## పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



21 నుండి ఏప్రిల్ నాలుగో తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని తెలిపారు జిల్లాలు 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని మొత్తం 12,516 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డి ఎం హెచ్ ఓ వెంకటరమణ, ఆర్టీసీ, పోలీసు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో

## చత్రపతి జయంతి శాంతియాత్ర



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 19 :** చత్రపతి జయంతి సందర్భంగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట అంగడి బజారు నుండి ట్రాక్టర్ పై చత్రపతి శివాజీ ఫోటోను ఏర్పాటు చేసి ఊరేగింపుగా శాంతి యాత్ర కన్నుల పండుగ గా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు, బిజెపి నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్

**-ఏ. నిరంజన్ రెడ్డి, సి.ఐ. మెట్పల్లి**




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఫిబ్రవరి 19 :** గత కొంతకాలంగా మెట్ పల్లి సబ్ డివిజన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇళ్లు మరియు మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను చాకచక్యంగా పట్టుకున్నారు మెట్ పల్లి సిఐ ఏ నిరంజన్ రెడ్డి మరియు మల్లాపూర్ ఎస్సై కే రాజు. నిందితుడి నుండి 103 గ్రాముల బంగారు ఆభరణాలు, 125.3 గ్రాముల వెండి ఆభరణాలు మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. వాటి మొత్తం విలువ 11 లక్షల రూపాయలు.

**వివరాలు:**

జగిత్యాల జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్, మెట్ పల్లి డిఎస్పి ఏ రాములు పర్యవేక్షణలో, మెట్పల్లి సీఐ ఏ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడిని గుర్తించింది. 18-02-2025 మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో మల్లాపూర్ ఎస్సై కే రాజు తన సిబ్బందితో కలిసి ముత్యంపేట గ్రామ శివారులోని షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో వాహనాల తనిఖీ చేస్తుండగా, మోటార్ సైకిల్ పై వస్తున్న నిందితుడిని అనుమానాస్పద స్థితిలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు.

**నిందితుడి నేపథ్యం:**

నిందితుడి పేరు మిట్టపల్లి లక్ష్మణ్ , రవి , పుండలిక్ విజయ్. తండ్రి: గజ్జారం, వయస్సు: 28 సం. కులం వీరముష్టి, చిరునామా: బైంసా పట్టణం, నిర్మల్ జిల్లా. స్వస్థలం: బైంసా, నిర్మల్ జిల్లా.లక్ష్మణ్ చిన్నతనంలో తల్లిదండ్రులతో కలిసి రాజీవ్ నగర్, బైంసాలో ఉండేవాడు. అతనికి నలుగురు అన్నదమ్ములు, ఇద్దరు అక్కలు ఉన్నారు. నలుగురు అన్నదమ్ములలో లక్ష్మణ్ మూడవ వాడు. 6వ తరగతి వరకు బైంసాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. పాఠశాలకు సరిగా వెళ్లకపోవడంతో తండ్రి కొట్టడంతో ఇంటి నుండి పారిపోయి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకున్నాడు. అక్కడ దాతలు పెట్టిన భోజనం తింటూ రైల్వే స్టేషన్ లోనే పడుకునేవాడు. కొన్ని రోజుల తర్వాత నాంపల్లిలోని భావర్చి హోటల్ లో 3 సంవత్సరాలు టేబుల్ క్లీనర్ గా పనిచేశాడు. హోటల్ యజమాని జీతం సరిగా ఇవ్వకపోవడంతో గొడవపడి బయటకు వచ్చాడు. నాంపల్లి కూలీ అడ్డాలో కూలీగా పని చేస్తుండగా, ఒక వ్యక్తి పరిచయం అయ్యాడు. అతను పని ఇప్పిస్తానని గుల్బర్గా, కర్ణాటకకు తీసుకువెళ్లి దొంగతనాలు ఎలా చేయాలో నేర్పించాడు. ఒకరోజు ఆ వ్యక్తి లక్ష్మణ్ ను గుల్బర్గా రైల్వే స్టేషన్ లో వదిలి పారిపోయాడు. లక్ష్మణ్ తిరిగి హైదరాబాద్ వచ్చి అక్కడక్కడ పనులు చేస్తూ మద్యం,పేకాటకు బానిసయ్యాడు. కూలీ పనితో వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయడం ప్రారంభించాడు.లక్ష్మణ్ ఒంటరిగా బస్సుల్లో వివిధ గ్రామాలకు వెళ్లి, తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, తాళాలు పగలగొట్టి, బీరువాలు తెరిచి బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులు దొంగిలించేవాడు. రోడ్లపై నిలిపి ఉంచిన తాళం లేని మోటార్ సైకిళ్లను కూడా దొంగిలించి, వాటిని ఉపయోగించి మరికొన్ని దొంగతనాలు చేసి, వదిలివేసేవాడు. దొంగిలించిన సొమ్ముతో లాడ్జిల్లో ఉంటూ జల్సాలు చేసేవాడు.లక్ష్మణ్ ఇప్పటివరకు 40 దొంగతనాలు చేయగా, 28 కేసులు కోర్టులో పెండింగ్ లో ఉన్నాయి. 12 కేసుల్లో కోర్టు జైలు శిక్ష విధించింది. అతను గతంలో మూడుసార్లు (మహబూబ్ నగర్, జగిత్యాల, కరీంనగర్) పోలీసుల నుండి తప్పించుకుని పారిపోయాడు. చివరగా, ఆగస్టు 2024లో నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ మండలంలో ఒక దొంగతనం, అక్టోబర్ 2024లో కమ్మర్పల్లి మండలంలో ఒక దొంగతనం చేసి, పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్ళాడు. డిసెంబర్ 2024లో బెయిల్ పై బయటకు వచ్చి మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో ఒక దొంగతనం, ముత్యంపేట గ్రామంలో మరొక దొంగతనం, మెట్పల్లి పట్టణంలో ఒక మోటార్ సైకిల్ దొంగతనం, మేడిపల్లి మండలం దమ్మన్నపేటలో మరొక దొంగతనం చేశాడు.

**స్వాధీనం చేసుకున్న సొత్తు:**

103 గ్రాముల బంగారు ఆభరణాలు,125.3 గ్రాముల వెండి ఆభరణాలు,ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు.వాటి మొత్తం విలువ సుమారు 11లక్షల రూపాయలు.ఈ అంతర్ జిల్లా గజదొంగను చాకచక్యంగా పట్టుకున్న మెట్పల్లి సిఐ ఏ నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ ఎస్సై కే రాజు మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ మరియు మెట్పల్లి డిఎస్పి ఏ రాములు గారు ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



**-రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.రియాజ్ ఉద్దీన్**

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 19 :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.రియాజ్ ఉద్దీన్ అన్నారు. బుధవారం మెటట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావుతో కలసి మాట్లాడుతూ ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డా.వి.నరేందర్రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నరేందర్ రెడ్డి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని, పట్టభద్రుల సమస్యల పట్ల ఆయనకు పూర్తి అవగాహన ఉందన్నారు. సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డా.వి.నరేందర్ రెడ్డి గెలిపించి శాసనమండలికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు ఆవేజ్. జెట్టి లక్ష్మణ్, నాగభూషణం, కొంతం రాజం, వెంకటి. నాయిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు



**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 19 :** జగిత్యాల జిల్లా పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియంత్రించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట మరియు అరెపెల్లి గ్రామాల్లోని గోదావరి నది ఇసుక రీచ్, వాగులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ అక్రమ ఇసుకను రవాణా చేసే లారీలు, ట్రాక్టర్లను తనిఖీ చేయడానికి అనేక ప్రదేశాలలో చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్రమ ఇసుక రవాణా మరియు మైనింగ్ను నిరోధించడానికి ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక టాస్క్ఫోర్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా కు పాల్పడే వారి పై కేసులు నమోదు చేయడం తో పాటుగా వాహనాల ను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గోదావరి నది తీరంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లు ఇసుక లోడు తో ఉన్న వాహనాలను స్వయంగా పట్టుకున్నారు.

## మెట్ పల్లి గీత కార్మిక కార్యవర్గానికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఫిబ్రవరి 19 :** మెట్ పల్లి పట్టణ గీతా కార్మిక సహకార సంఘ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కార్యవర్గానికి బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.అధ్యక్షులుగా వరుసగా రెండోసారి ఎన్నికైన పూదరి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చర్లపల్లి రాజేశ్వర్గౌడ్ లతో పాటు డైరెక్టర్లు ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, గుండవేని ప్రణయ్ గౌడ్ ,గొట్టిపర్త రాజేందర్ గౌడ్, బక్కూరి రమేష్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారికి మిఠాయిలు తినిపించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామా గౌడ్, జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్ నాయకులు చర్లపల్లి చిన్న అంజగౌడ్ ముంజ సత్యనారాయణ గౌడ్ జోగున్పల్లి రాజేశ్వర్గౌడ్ చెట్లపల్లి అశ్విన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షాకీర్ సిద్ధికికి సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి,ఫిబ్రవరి 19 :** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షాకీర్ సిద్ధికినీ 12వ వార్డు రబ్బానీ పుర కాలని వాసులు ఘనంగా సన్మానించారు. కెనాల్ కట్టపై సీసీ రోడ్డు లేకపోవడంతో కాలని వాసులకు, వ్యవసాయ పనులకు వెళ్లే వ్యవసాయదారులకు వర్షాకాలంలో నీరు నిలిచి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ కెనాల్ కట్టపై అయ్యప్ప దేవాలయం నుండి రబ్బానీ పుర వరకు ఒక కోటి పదకొండు లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి రోడ్డు వేయించిన సందర్భంగా షాకీర్ సిద్ధికిని సన్మానించినట్లు కాలని వాసుల తెలిపారు. కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజ్ లు లేకపోవడంతో వర్షాలు కురిసి నీళ్లు ఇండ్లలోకి వచ్చేవని వాటితో పాటు పాములు, కప్పాల బెడద ఉండేదని,రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీసీ రోడ్డు, మురుగు కాలువ, కల్వర్టు నిర్మాణం ద్వారా సమస్యలు తొలగిపోతాయని తమ కాలనీ సిసి రోడ్డు కోసం నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, సంబధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్,చందు,హన్మంతు,అనిత,అప్సరి, బేగం,హసీనా,సురేష్,సంగీత,శాంత,రాము,లక్ష్మి,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఫిబ్రవరి 19 :** గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామానికి చెందిన బుర్ర వెంకన్న వజ్రవ్వలు నిరుపేద కుటుంబానికి చెందినవారు కాగా ఆ కుటుంబానికి చెందిన రాజమణి పెళ్లి నిశ్చయం కాగా ఆ కుటుంబానికి బుధవారం యువ నాయకుడు ఆవారి చందు రూ 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అవారి చందును గ్రామస్తులు అభినందించారు.

# గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు యువకుల అరెస్టు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 19 :** గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు యువకులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామ శివారులో ముగ్గురు యువకులు గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ముగ్గురిని అదుపులోకి తీసుకోని వారి వద్ద నుండి 130 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రఘురాములకోట గ్రామ




శివారులో ఇద్దరు యువకులు గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ఇద్దరిని జగిత్యాల రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 1211 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రెండు కేసుల్లో ఐదుగురు నిందితులు మానుక కులదీప్, బొక్కేనపల్లి పవన్ కుమార్, మగ్గిడి రాకేష్, కోరేపు వినయ్, అనుమల్ల లోకేష్ కుమార్ లు జగిత్యాల పట్టణానికి చెందిన వారని తెలిపారు. వీరు ఉట్నూరు నుండి ఓ వ్యక్తి వద్ద నుండి గంజాయి తీసుకోని వచ్చి విక్రయిస్తున్నారని వివరించారు. గంజాయి విక్రయించిన, సరఫరా చేసిన, సేవించిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన సిబ్బందికి రివార్డులు అందించారు. ఈ సమావేశంలో జగిత్యాల రూరల్ సీఐ వై.కృష్ణారెడ్డి, ఎస్ఐ సధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల
# గెలుపే లక్ష్యంగా పని చేయాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 19:** భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మెట్ పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి అధ్యక్షతన పచ్చీస్ ప్రబారి సమావేశాన్ని నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పచ్చీస్ ప్రబారిలు క్రియాశీల పాత్ర పోషించి ప్రచారం నుండి ఓటు వేసే వరకు బాధ్యత తీసుకొని అభ్యర్థులను విజయతీరాలకు చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నియోజకవర్గ కన్వీనర్ ధోనికెల నవీన్,ఎమ్మెల్సీ మండల కన్వీనర్ జంగిటి శ్రీధర్, మారు జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ
# శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 19:** రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు గంగా మాత ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోత్సవాల మధ్య బుధవారం కన్నుల పండుగ జరిగింది.ప్రతిఏటా గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కళ్యాణ మహోత్సవానికి రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని చెర్ల కొండాపూర్,మైతాపూర్, ఇటిక్యాల్ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదన ఏర్పాటు చేశారు. గంగపుత్రుల సంఘం అధ్యక్షులు తోపారపు రవీందర్, ఉపాధ్యక్షులు పల్లి కొండా రమేష్,సంఘు సభ్యులు దువ్వాక రాజారెడ్డి, తోపారపు ఆశన్న,దేవుని నారాయణ, రమేష్, పోచయ్య,కల్లెడ కిరణ్,సురేష్,కూనరాపు భూమేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు కడకుంట్ల నరేష్, కాటిపెల్లి రామ్ రెడ్డి, రాకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు వినతి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 19 :** మెట్ పల్లి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం కమిటీ సభ్యులు బుధవారం మాజీ జడ్పిటిసి జంగిలి సునీత దేవి ఆధ్వర్యంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం డైనింగ్ హాల్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు దుద్దుల తిరుపతి,మారిశెట్టి అదిరెడ్డి,మాసం రమేష్,చుక్కా సాగర్,సూర శ్రీనివాస్,బత్తుల సంజీవ్,పుప్పాల రాజేందర్,పుప్పాల రమేష్,పుప్పాల సందీప్,సూర సాయిరెడ్డి,గుర్రాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఫిబ్రవరి 19:** మెట్ పల్లి మండలం రామాల చ్చుక్కపేట్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను శివాజీ కమీటి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డీ కార్యకర్తలతో కలిసి ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసీ జై భవాని జై శివాజీ అంటూ నినాదాలు చేశారు.అనంతరం మండల అధ్యక్షుడు కొమ్ముల రాజపాల్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని, హైందవ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప రాజుగా ఛత్రపతి శివాజిని కొనియాడారు.ప్రతిఒక్క యువత దేశం,దర్మం కోసం పని చేసేందుకు ముందుండాలని కోరారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ హెచ్చరిక బోర్డులు




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 19 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ ఎచ్ 7 హైవే రాజారాంపల్లి జగిత్యాల కు వెళ్లే రోడ్డుపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించ డానికి జిల్లా ఎస్పి అశోక్ కుమా ర్ ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పి డి రఘుచందర్ సూచ న మేరకు ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రదేశాలను గుర్తించి వాహనదారులను అప్రమత్తం చేయడానికి ప్రమాదాలు ఎక్కువగా జరిగిన ప్రదేశాలను గుర్తించి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధ వారం హెచ్చరిక బోర్డులను అమర్చారు. వాహనదారులు రోడ్డుపై ప్రయానించే సమయంలోతప్పని సరి హెల్మెట్, కారు నడిపేటప్పు డు సీట్ బెల్ట్ ధరించాలని,ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని ధర్మపురి సి ఐ రామ్ నర్సింహారెడ్డి,వెల్గటూర్ ఎస్సై ఆర్. ఉమాసాగర్ లు కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆదిల్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 19 :** మెట్ పల్లి పట్టణంలోని గ్రంథాలయాన్ని బుధవారం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.ఎండి. రియాజిద్దీన్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఫ్రెండ్స్ చారిటేబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అభ్యర్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించడం అభినందనీయమని, ట్రస్టు అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్ ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు, నాయకులు ఎండి. ఆవేజ్, జెట్టి లింగ్, కొంతం రాజం, లైబ్రేరియన్ వసంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 19:** నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా బుధవారం మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల, నాయకుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బైన ప్రశాంత్, పందిరి నాగరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించడమే ధ్యేయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (సుల్తానాబాద్) ఫిబ్రవరి 19 :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించడమే మా ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని యువసంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ అన్నారు.సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య గారు హాజరై మాట్లాడుతూ యువ సంకల్ప ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తుందని అందులో ప్రధానంగా అన్నదానం మరియు విద్యాదానం అనగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులను అభినందించడం జరిగినది ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటారు కాబట్టి వారికి మేము అండగా ఉండాలని ప్రతి సంవత్సరం పరీక్ష ప్యాడ్స్ మరియు స్టేషనరీ బెల్ట్స్ అందించడం జరుగుతుందని నిరుపేద విద్యార్థులను దాతల సహకారంతో ఇట్టి కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ సభ్యులు గాలపల్లి కుమార్ ,శివ,సదానందం, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛతపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్,(గోదావరిఖని) ఫిబ్రవరి 19 :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆలయ ఫౌండేషన్,, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం,,గోదావరిఖని పట్టణంలో, చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎంఏ కరీం , శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందర్భంగా తిట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ లు మాట్లాడారు, భారతదేశ సమతా రాజ్యం కోసం పాటుపడ్డ గొప్ప పరాక్రమ వంతుడు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు, అన గారిన వర్గాలలో జన్మించిన శివాజీ మహారాజ్ చిన్నతనం నుండే తన జీవితమంతా ప్రజల కోసమే పాటుపడ్డన్నారు వారి ఆశయాలను కొనసాగించాలన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాళ్ల కృష్ణయ్య,, ఏఐటియుసి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, ఎంఏ,కరీం జిల్లా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జిల్లా కో కన్వీనర్, ఆకునూరి బాల అంకుష్, గద్దల శశిభూషణ్, దుబాసి బొందయ్య, కలువల రాజేశం, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు ఈర్ల శ్రీనివాస్, సిల్వర్ గణేష్, రవి, బాదే వెంకటేష్, తిరుపతి, మంతెన రాజేష్, అరుకుల సాయి ప్రసాద్, బొచ్చు శంకర్, ఎం చంద్రశేఖర్, కే రవి మధునయ్య గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జూడో క్రీడాభివద్ధికి విశేష కృషి..

**-శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 19 :** తెలంగాణ లో క్రీడా రంగం దిన దిన అభివృద్ధి చెందుతున్న దని అందులో భాగంగానే తెలంగాణ వ్యాప్తంగా గ్రామ గ్రామాన జూడో క్రీడకు విశేష ఆదరణ తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని శాసన మండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ జూడో సంఘం చైర్మన్ బండ ప్రకాశ్ అన్నారు. బుదవారం కరీంనగర్ లోని హెటల్ మైత్రీలో తెలంగాణ జూడో సంఘం కార్యవర్గ సమావేశంతో పాటు నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.ఈ సమావేశానికి ఆయన హాజరు కాగా నూతన కార్యవర్గానికి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన తెలంగాణలో జూడో క్రీడాకారులకు కొదువ లేదని భవిష్యత్ లో ఒలంపిక్ స్థాయికి ఎదుగాలన్నారు. 38వ జాతీయ క్రీడల్లో తెలంగాణ జూడో క్రీడాకారులు అద్వితీయ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. జూడో క్రీడ రాష్ట్రంలో క్రేజీ గేమ్‌గా అవతరించబోతు న్నదని తెలిపారు. ప్రతి ఒక్కరు యుద్ధ క్రీడ లాంటి జూడోలో శిక్షణ తీసు కోవాలని సూచించారు. తెలంగాణ జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండ రాజ్ కుమార్, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణలో జూడో క్రీడల్లో అత్యుత్తమంగా శిక్షణ కార్యక్రమాలు జరిగేలా త్వరలోనే అకాడమీలను సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశం లో జూడో క్రీడలో తెలంగాణ క్రీడాకారు లు పతకాల పంట పండిస్తూ తెలంగాణ కీర్తిని ఇనుమడింపజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూడో సంఘం కోశాధికారి ఆర్ మహేందర్ రెడ్డి తో వివిధ జిల్లాల నుంచి హాజరైన అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

**ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ జూడో సంఘం నూతన కార్యవర్గం ఇదే....**

2025-2029 సంవత్సరాలకు గాను తెలంగాణ జూడో సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కరీంనగర్ వేదికగా జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఎన్ పరమేశ్వర్ వ్యవహరించగా జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి పరిశీలకులుగా జాయ్ వర్గీస్ కె, తెలంగాణ ఒలంపిక్ సంఘం నుంచి పి మల్లా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికారిక సంస్థ నుంచి వి శ్రీనివాస్ లు హాజరయ్యాను. నాలుగు సంవత్సరాల కాల పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పనిచేస్తుందని ఎన్నికల అధికారి ఎన్ పరమేశ్వర్ ప్రకటించారు. తెలంగాణ జూడో సంఘం అధ్యక్షులుగా వరంగల్ జిల్లాకు చెందిన బండ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా కరీంనగర్ కు చెందిన గసిరెడ్డి జనార్ధన్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా ఉపాధ్యాక్షులుగా కడారి అనంతరెడ్డి (కరీంనగర్), పబ్బతి బాలరాజు (యాదాద్రి భువనగిరి), బాదినేని రాజేందర్ రెడ్డి (జగిత్యాల), మాటేటీ సంజీవ్ కుమార్ (పెద్దపల్లి), సంయుక్త కార్యదర్శులుగా రాయిరెడ్డి శంకర్ రెడ్డి (సిద్ధిపేట), సిలివేరి మహేందర్ (పెద్దపల్లి), తిప్పారపు సత్యనారాయణ (రాజన్న సిరిసిల్ల), చందనగిరి నాగరాజు (వరంగల్), కోశాధికారిగా రాయిరెడ్డి మహేందర్ రెడ్డి (సిద్ధిపేట), కార్యవర్గ సభ్యులుగా ఏ సాయి చరణ్ (అదిలాబాద్), వై సాయి కిరణ్ (నిర్మల్), కె తిరుపతి గౌడ్ (రాజన్న సిరిసిల్ల), కె రాకేష్ (ఆసీఫాబాద్), ఎ రమేశ్ రెడ్డి (మంచిర్యాల), ఎం శ్రీనివాస్ (జగిత్యాల) లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాగా ఎన్నికైన నూతన కార్యవర్గం తెలంగాణ జూడో సంఘానికి చైర్మన్‌గా తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అదే విదంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ శాలువాలు, పూల బోకేలతో ఘనంగా సత్కరించారు.

# గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 19 :** గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా సంక్షేమ అధికారి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 19 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని హరిదాసు నగర్ రాగట్లపల్లి, ధూమాల, అల్మాస్ పూర్, కేజీబీవీ వీర్నపల్లి మండలంలో వీర్నపల్లి, బాబాయ్ చెరువు తాండ మరిమడ్ల ఏకలవ్య మోడల్ స్కూల్ రుద్రంగి మండలంలో వీరుని తండా దిగావత్ తండా అడ్డబోర్ తండా మానాల, బడి తాండ మొదలైన అంగన్వాడీ గ్రామాలను అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు.. పిల్లల హాజరు, ఆరోగ్యలక్ష్మి లో భాగంగా గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం అపురూపం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 19 :** పెద్దపల్లి కలెక్టరేట్ ఆవరణలోని శ్రీ అలువేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అధ్యయనోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి దివ్య దర్శనం అపురూపం అని ఎమ్మార్పీఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. స్వామివారిని దర్శనం చేసుకుని వేదపండితులచే ఆశీర్వాదం పొందామని చెప్పారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన ఆలయ కమిటీ చైర్మన్, టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు, ఉద్యోగ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ ను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్, తాండ్ర శ్రీనివాస్, మండల ఇంచార్జి అంబాల నరేష్, మండల అధ్యక్షులు దాసరి సతీష్, పట్టణ అధ్యక్షులు పెర్క సాగర్, ఆర్నకొండ ప్రసాద్, కనుకుంట్ల అజయ్, అంబాల రవితేజ, దూడపాక రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీని గెలిపించండి స్థానిక ఎన్నికలలో సత్తా చాటుదాం

**-ఎమ్మెల్సీ బల్మూరు వెంకటి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 19 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకటి మాట్లాడుతూ ఎమ్మెల్సీగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కోరారు ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేందర్ రెడ్డి విజయం స్థానిక ఎన్నికలలో మనకు పూలబాట వేస్తుందని అన్నారు.ఈ ఎన్నికలో ప్రభుత్వం చేసిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరించి పట్టభద్రులను ఒప్పించి ఓట్లు సాధించినప్పుడే నిజమైన కార్యకర్తలుగా గుర్తింపు పొందుతామని అన్నారు బిఆర్ఎస్ పార్టీ కేసులనుంచి తప్పించుకోడానికి బిజెపి పార్టీ తో ఒప్పందం కుదుర్చుకొని ప్రత్యక్షంగా మద్దతిస్తుందని అందుకే అభ్యర్థిని నిలబెట్టలేకపోయిందన్నారు ప్రతిపక్ష అభ్యర్థికి అవకాశం ఇస్తే గతంలో మనం గెలిపించిన జీవన్ రెడ్డి ఎన్నికకు సార్థకత లేకుండా పోతుందన్నారు. ఈ ఎన్నిక 43 నియోజకవర్గాలలో ప్రభావితం చూపుతుందని ఉమ్మడి నాలుగు జిల్లాలలో పార్టీ ఉనికిని కాపాడుతుంది అన్నారు ఈ సమావేశంలో సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిడ్నీ సర్జరీ చికిత్స కేంద్రాలు లేక రోగుల ఇబ్బందులు

**- రక్త నాలాల సర్జరీకీ గాంధీ,నిమ్స్ లే శరణ్యం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల ఫిబ్రవరి 19 :** కిడ్నీ బాధితుల్లో వయోవృద్ధులే అత్యధికులు ఉంటున్నారు.కాగా ఉమ్మడి కరీంనగర్,జగిత్యాల,పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల్లో రక్త నాళముల సర్జరీకి దయాలసిస్ కేంద్రాలు లేక పోవడంతో కిడ్నీ బాధితులు హైదరాబాద్ పట్నంలోఉన్న గాంధీ,నిమ్స్ ,తదితర కార్పోరేట్ ఆసుపత్రులకు వ్యయ ప్రయాసలతో వెళ్లుతూ అష్టకష్టాలు పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 ప్రభుత్వ ఆస్పత్రుల్లో దయాలసిస్ కేంద్రాలుండగా 160 వరకే పడకలు అందుబాటులో ఉన్నాయి.దాదాపు 12,250 మంది రోగులు చికిత్స పొందుతుండగా అందులో 900 కు పైగా వయోవృద్ధులే ఉన్నారు.జగిత్యాల జిల్లాలో 3 ఆసుపత్రులు,50 పడకలు, కరీంనగర్‌లో 4 ఆసుపత్రులు45 పడకలు,పెద్దపల్లి లో 3 ఆసుపత్రులు 20 పడకలు,సిరిసిల్లలో 2 ఆసుపత్రులు 45 పడకలు అందుబాటులో ఉన్నాయి.

**కిడ్నీ భాదితుల ఇబ్బందులు..**

కిడ్నీ భాదితులకు తొలిసారిగా రక్త శుద్ధి చేయాల్సిన పరిస్థితిలో వాస్క్యులర్ సర్జరీ అవసరమవుతుంది.శరీరంలో రక్తాన్ని 4 గంటల పాటు అన్ని అవయవాలకు ప్రవహించేలా ఈ సర్జరీ చేస్తారు.అయితే ఇలాంటి సర్జరీలు హైదరాబాద్‌లోని గాంధీ,నిమ్స్ ఆసుపత్రుల్లో,ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రుల్లో మాత్రమే చేస్తారు.ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ సర్జరీ లు అందుబాటులో లేకపోవడంతో రోగులు వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారు.ప్రత్యేకముగా కిడ్నీ వైద్య నిపుణులు సైతం ఉమ్మడి జిల్లా ఆసుపత్రుల్లో లేరు.ఉమ్మడి జిల్లాలోని జగిత్యాల,పెద్దపల్లి,సిరిసిల్ల,కరీంనగర్ ఆసుపత్రుల్లో కేవలం దయాలసిస్ యంత్రాల టెక్నీషియన్లు,స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది మాత్రమే ఉన్నారు. చికిత్స అనంతరం ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా రెండు రోజులకు ఒక సారి 4 గంటల పాటు రక్తం శుద్ధి చేసుకుంటున్నారు.అయితే సర్జరీలకి మాత్రం కిడ్నీ రోగులు హైదరాబాద్ కు వ్యయ ప్రయాసలతో వెళ్లి చేయించుకోవాల్సి వస్తున్నది.సర్జరీ కేంద్రాలను ఉమ్మడి జిల్లాల్లో జగిత్యాల,కరీంనగర్,పెద్దపల్లి,సిరిసిల్ల జిల్లాల్లో ఏర్పాటు చేయాలని కిడ్నీ భాదితులు కోరుతున్నారు.

**కిడ్నీ సర్జరీ కేంద్రాలు లేక భాదితుల వ్యయ ప్రయాసలు**

**-హరి ఆశోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు.జగిత్యాల**

కిడ్నీ భాదితుల్లో అత్యధికులు సీనియర్ సిటీజేన్లే ఉన్నారు.తొలిసారి సర్జరీకి తప్పనిసరిగా హైదరాబాద్ లోని గాంధీ,నిమ్స్ ఆసుపత్రులకు,ప్రైవేట్ కార్పోరేట్ ఆసుపత్రులకు వ్యయ ప్రయాసలతో వెళ్లాల్సి వస్తున్నది.. జగిత్యాల,పెద్దపల్లి,రాజన్నసిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహకు, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించాము.

# కలాం స్ఫూర్తి యాత్ర

**-ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్దపల్లి సందర్శన : డి.ఇ.ఓ డి.మాధవి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ పెద్దపల్లి, ఫిబ్రవరి 19 :** భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో కలాం స్ఫూర్తి యాత్ర తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులకు అత్యాధునిక సాంకేతికతను అందించేందుకు పయనిస్తోంది. ఈ యాత్రలో భాగంగా, బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హ్యాండ్స్-ఆన్ లెర్నింగ్ అనుభవాన్ని అందించింది.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను వినియోగించుకుని మనం మరింత అభివృద్ధి చెందాలన్నారు. విద్యార్థులు వినూత్న ఆవిష్కరణలతో ఒక లక్ష్యంతో ముందుకు వెళ్ళాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు కె.రామచంద్రం,జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు,కరుణశ్రీ,కృష్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఎల్ ఓ టి ప్రింటింగ్, రోబోటిక్స్, ఏ ఆర్/ వి ఆర్, మెషిన్ లెర్నింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అవకాశాన్ని కల్పించారు. విద్యార్థులు ప్రాక్టికల్ లెర్నింగ్ ద్వారా సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేలా ప్రోత్సహించారు. ఈ సందర్శనలో ఏడోవజ బృందం సభ్యులు విద్యార్థులతో ఆసక్తికరంగా చర్చించారు. భవిష్యత్తు శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు, టెక్నాలజీ పెద్దపల్లి పాఠశాలల నుండి పుట్టుకొచ్చేలా ప్రేరణనిచ్చేందుకు మేము కృషి చేస్తున్నాం అని ఫ్లోబస్సు వ్యవస్థాపకుడు మధులాష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఫ్లో బృందం సభ్యులు మధులాష్ బాబు ఫౌండర్ మరియు సీఈవో ఎన్. అజయ్ రెడ్డిదిలీప్ కుమార్‌లిలి సాయి సుబ్రమణ్యం రోహిత్ జలగాంబస్ పైలట్ - రమేష్ ఈ కార్యక్రమానికి సేల్స్ ఫోర్స్ సి ఎస్ ఆర్ వందేమాతరం ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ( పి ఎస్ ఐ సి) ముఖ్య భాగస్వాములుగా మద్దతునందించారు. స్థానిక విద్యాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలను కలాం స్ఫూర్తి యాత్ర సందర్శించనుంది., తద్వారా వేలాది మంది విద్యార్థులను సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.




## జగ్జీవన్ రామ్ విగ్రహానికి మెట్లు ఏర్పాటు చేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 19 :** పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ వద్ద శాశ్వతంగా ఉండేలా మెట్లు ఏర్పాటు చేయాలని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం అధికారులను కోరారు. ఈమేరకు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసి మెట్ల నిర్మాణం చేయకపోవడం వల్ల జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహణ సందర్భంగా పూలమాలలు వేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. తక్షణమే దృష్టి సారించింది మెట్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కండె కరుణాకర్ పాల్గొన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో అధికారిని కలవకుండా అడ్డుకుంటున్న అటెండర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## అంగన్వాడీ సెంటర్‌లో అయోడిన్‌పై అవగాహన




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 19 :** గంభీరావుపేట మండల కేంద్రంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అయోడిన్ లోపం ద్వారా యుక్తవయస్సు మహిళల్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు , పిల్లల్లో మందబుద్ధి, శారీరక ఎదుగుదల లోపిస్తుందని, గాయిటర్, థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని అందుకు గర్భవతులు, పాలిచ్చే తల్లులు, విద్యార్థులు అయోడిన్ ఉన్న సీ ఫుడ్ అయినటు వంటి చేపలు, రొయ్యలు, కూరగాయలు, పాలు,పెరుగు నాణ్యమైన పౌష్టిక ఆహారం, మంచి భోజనం తీసుకోవాలని ఐజిడి ద్వారా వివరించారు.ఇట్టి కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సంగీత,అంగన్వాడీ టీచర్స్ మమత పాల్గొనడం జరిగింది.

## ఘనంగా చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 19 :** కమాన్ పూర్ మండల కేంద్రం లో చత్రపతి శివాజీ యువసేన ఆద్వర్యం లో చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వక్తలు ఛత్రపతి శివాజీ దేశానికి, ధర్మం కోసం చేసిన వీరోచిత సాహసాలను వారి పుట్టిన రోజు సందర్భంగా వివరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు జంగపెల్లి శ్రీనివాస్, సతీష్, గన్నవరపు రవి,బొంగొని శ్రీనివాస్, బిళ్ళ అంజి , అనుదిప్, బీసీ సంఘం నాయకులు నల్లవెల్లి శంకర్, బీజేపీ నాయకులు మాచ్చగిరి రాము, జంగపేల్లి అజయ్, సారయ్య, మల్లరపు అరుణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు సత్యనారాయణ , పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, కుక్క రవి, బి అర్ ఎస్ నాయకులు నిలం శ్రీనివాస్, గుర్రం లక్మిమల్లు , రాజు, నాయకులు కార్యకర్తలు, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యోగులు అడుక్కునే దుస్థితి ఎందుకొచ్చింది?

- 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటుతో ఉప ఎన్నికలు తథ్యం
- ఉప ఎన్నికలొస్తే 7 సీట్లు బీజేపీ గెలవడం ఖాయం
- రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 19 :** తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇయాళ జీతభత్యాలు, సమస్యల పరిష్కారం కోసం అడుక్కునే దుస్థితి ఎందుకొచ్చిందో ఆలోచించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. డీఏలు, పెండింగ్ బిల్లులతోపాటు జీపీఎఫ్ దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వకుండా ప్రభుత్వం వేధిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఉద్యోగులుసహా ఏ ఒక్కవర్గమూ సంతోషంగా లేదన్నారు. ప్రభుత్వంలోనూ లుకలుకలు మొదలయ్యాయని, సొంత పార్టీ ఎమ్మెల్యేలు అసమ్మతి పేరుతో రహస్య సమావేశాలు నిర్వహించుకుంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై త్వరలోనే అనర్హత వేటు పడటం తథ్యమన్నారు. ఎప్పుడు ఉప ఎన్నికలు వచ్చినా 7 సీట్లు బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ఈరోజు రాత్రి ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని సీతారాంపూర్‌లో నిర్వహించిన అధ్యాపక, ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏమన్నారంటే... మీరంతా తప్పకుండా 'చావా' సినిమాను చూడాలి. కుహానా లౌకిక వాదుల నుండి సమాజాన్ని కాపాడటంతోపాటు నిజమైన చరిత్రను ప్రజలకు తెలియజేయాలంటే ఇట్లాంటి సినిమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మోదీ ప్రభుత్వం ఛత్రపతి శివాజీ, అంబేద్కర్, పూలె, సావర్కర్ వంటి యోధులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని భావిస్తుంటే.... కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తుపాకీలు పట్టుకుని నక్సల్స్ గా తయారు చేసేలా విద్యా వ్యవస్థను తయారు చేయాలని చూస్తోంది. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. తెలంగాణలోని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఒక రికార్డు చరిత్ర పుటల్లో నమోదై ఉంది. అదేంటో తెలుసా....? ప్రపంచంలో ఏ ఉద్యోగి, ఏ టీచర్, ఏ ఉద్యోగ సంఘమైనా వాళ్లకు రావాల్సిన హక్కుల గురించే కొట్లాడుతుంటయ్....కానీ మీరు మాత్రం ఉద్యోగాలను, జీతాలను, జీవితాలను ఫణంగా పెట్టి 'స్వరాష్ట్ర సాధన' కోసం కొట్లాడిర్రు. 42 రోజులపాటు సకల జనుల సమ్మె చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నరు. తెలంగాణ సాధనలో రాజకీయ పార్టీల పాత్ర ఎంత ఉందో...ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత్ర అంతకంటే ఎక్కువే ఉంది. మరి మీరు ఇంత త్యాగం చేసి...తెగించి కొట్లాడి తెలంగాణ సాధించుకుంటే మీకేం ఒరిగిందే?... కష్టాలు, కన్నీళ్లు, బాధలు తప్ప.. తెలంగాణ సాధించుకున్నందుకు సంబురపడాలో... ఇంకా జీతభత్యాలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, గ్రాట్యూటీ బిల్స్ కోసం అడుక్కునే పరిస్థితి వచ్చిందని బాధపడాలో తెలియడం లేదు. మీ పరిస్థితి ఎట్లుందంటే... సముద్రాన్ని ఈది వచ్చినోడు... మురికి గుంటల పడి చచ్చినట్లుంది. రాష్ట్రం కోసం తెగించి కొట్లాడినోళ్లు... ఇయాళ జీతభత్యాలు, బదిలీలు, ప్రమోషన్లు, జీపీఎఫ్ పైసల కోసం అడుక్కోవాల్సిన దుస్థితి వచ్చే.... కేసీఆర్ పాలనలో ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు. చివరకు జీతాలు కూడా ఇయ్యకుండా నానా గోస పెట్టిండు. జీతాలడిగేందుకు వెళ్లిన సంఘాలను బెదిరించిండు. సమ్మె చేస్తే సస్పెండ్ చేస్తానని, 3 నెలలకోసారి జీతాలిస్తానని చెప్పిండు. నేను వార్నింగ్ ఇస్తే... జీతాలిచ్చిండు. మీ సమస్యల కోసం కొట్లాడింది మేము. కానీ కాంగ్రెస్ కు ఓటేస్తే మీ సమస్యలేమైనా తీరినయా? పీఆర్సీ లేదు. 317 జీవోతో చెట్టుకొకరు పుట్టకొకరు అయ్యిర్రు. కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ఉద్యోగులకు డీఏలిస్తుంటే.... రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ ఊసే ఎత్తకపాయే. 4 డీఏలు పెండింగ్‌లో పెట్టింది. ఆఖరికి మీ జీతం పైసల్లోంచి దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇయ్యకుండా సతాయిస్తున్నరు. ఇయాళ పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్ బకాయిలు మొత్తం కలిపితే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం 8 వేల 200 కోట్లు బాకీ పడ్డది. ఈ పైసల కోసం నెలల తరబడి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థిక మంత్రి పేషీ చుట్టూ.. ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా కనికరం చూపకపాయే...కేసీఆర్ ప్రభుత్వం ఇట్లనే పైసల్లేవని ఉద్యోగుల వయో పరిమితిని 58 నుండి 61కి పెంచిండు. అయినా 61 ఏళ్లు నిండినోళ్లు గత ఏడాది(2024లో) 8 వేల మంది



ఉద్యోగులు రిటైర్డ్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబో తున్నరు. వీళ్ల రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలే...ఇప్పటి వరకు ఒక్కరికి కూడా బెన్ ఫిట్స్ ఇయ్యలే... ఇదేందని అడిగితే పైసల్లేవంటున్నరు. కేబినెట్ లోని నలుగురు మంత్రులకు సంబంధించిన బిల్లులన్నీ క్లియర్ అవుతున్నయ్. 15 శాతం కమీషన్ ఇస్తే కాంట్రాక్టర్ల బిల్లులు కూడా చెల్లిస్తున్నరు. కానీ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వకుండా సతాయిస్తున్నరు. మీరు రిటైర్డ్ అయితే బెన్ ఫిట్స్ ఇయ్యక మిమ్ముల్ని మీ కుటుంబాలను నడిబజార్ల పడేసిండు. ఆ పైసలొస్తే పిల్లల పెళ్లిళ్లు చేయొచ్చని ఆశపడ్డ ఉద్యోగులు ఆ పైసలు రాక బిడ్డల పెళ్లిళ్లను వాయిదా వేసుకుంటున్నరు. కుటుంబాలు గడవక, చేయిచాచి అప్పులు అడగలేక లోలోన కుమిలి కుమిలిపోయి గుండె ఆగి చనిపోతున్నా పట్టించుకోవడం లేదు. మీకోసం పోరాటాలు చేసింది బీజేపీ. మీ హక్కుల కోసం తపస్ తప్ప ఇప్పుడున్న ఏ సంఘమూ ముందుకు రాకుంటే... మీ కోసం తెగించి కొట్లాడింది బీజేపీ. మీ జీతాల కోసం కొట్లాడి ఫస్ట్ నాడు జీతమొచ్చేలా చేసింది బీజేపీ. మీ బదిలీలు, ప్రమోషన్ల కోసం లాఠీదెబ్బలు తిని సాధించింది బీజేపీ. 317 జీవోతో చెట్టుకొకరు పుట్టకొకరై ఆత్మహత్యలకు పాల్పడుతుంటే మేమున్నాం భయపడకండి. కాషాయ జెండా మీకు అండగా ఉందని భరోసా ఇచ్చి తెగించి కొట్లాడి రక్తం చిందించింది బీజేపీ. లాఠీదెబ్బలు పడుతున్నా... మా ఆఫీస్ పై గ్యాస్ కట్టర్లతో దాడి చేసి అద్దాలు పగలగొట్టినా, రంపంతో కోసినా... పగిలిన అద్దాలు కుచ్చుకుని జలజల రక్తం ఏరులై పారుతున్నా, కాళ్లు చేతులు విరిగినా, బరబరా గుంజుకుపోయి జైల్లో వేసినా అదరక బెదరక మీ కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి కొట్లాడింది బీజేపీ కార్యకర్తలే. మీ పిల్లల ఉద్యోగాల కోసం అలుపెరగని పోరాటాలు చేసింది బీజేపీ. ప్రతి జిల్లాలో నిరుద్యోగ మార్చ్ చేసింది బీజేపీ. గ్రూప్1 పేపర్ లీకేజీపై కొట్లాడింది బీజేపీ. మాపై దొంగ కేసులు పెట్టి జైలుకు పంపినా, మా కార్యకర్తలపై లాఠీలు విరిగేలా కొట్టినా భయపడకుండా మీ పిల్లలకు అండగా ఉంటూ పోరాడింది బీజేపీ. కేంద్ర మంత్రిగా ఉన్నా... మీ పిల్లలు గ్రూప్ 1 కోసం కష్టపడుతుంటే... వాళ్ల కోసం మంత్రి పదవిని లెక్క చేయకుండా అశోక్ నగర్ చౌరస్తాకు వెళ్లి అండగా నిలిచి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చింది ఈ బీజేపీ. మరి ఇంత చేస్తే అసెంబ్లీ ఎన్నికల్లో మీరు ఎవరికి ఓటేసిర్రు. మీకోసం కొట్లాడినోళ్లను కాదని, ఏనాడూ మిమ్ముల్ని పట్టించుకోని కాంగ్రెస్ కు ఓటేసి గెలిపిస్తారా? ఆ పార్టీని గెలిపిస్తే ఏం జరిగింది? మీకేం న్యాయం జరిగింది? మీకోసం కొట్లాడిందెవరు? పదవుల కోసం పెదవులు మూసుకుని మీ జీవితాలను గాలికొదిలేసిందెవరు? ఆలోచించండి. బీసీ కులగణన పేరుతో ముస్లింలను బీసీజాబితాలో చేర్చి బీసీలకు నష్టం చేస్తోంది. బీసీ జనాభాను తగ్గించే కుట్ర చేస్తోంది. రాష్ట్ర జనాభా 4 కోట్ల 30 లక్షలని అందరికీ తెలుసు...3 కోట్ల 95 లక్షల మందికి తెలంగాణలో ఆధార్ కార్డులున్నయ్. మరి 3 కోట్ల 70 లక్షల మంది అని ప్రభుత్వం ఎట్లా చెబుతుంది? మిగిలిన 60 లక్షల మందిని ఏమైనట్లు? మాది హిందూ జాతి... గోత్రం ఉంటది. మొలదారం కట్టుకుంటాం. పూజలు చేస్తాం. మంగళహారతి పడతాం.. అట్లాంటి మా జాతిలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? పైగా నిన్న సర్క్యులర్ చూసిన. రంజాన్ భక్తులు సాయంత్రం 4 గంటలలోపు డ్యూటీ వదిలేసి వెళ్లిపోవచ్చట. మరి అయ్యప్ప, హనుమాన్, భవానీ భక్తులు ఏం పాపం చేశారు? వాళ్లకు ఎందుకు మినహాయింపు ఇవ్వరు. కాంగ్రెస్ లోని హిందువులు ఏం చేస్తున్నరు. వాళ్లలో హిందూ రక్తం చచ్చిపోయిందా? చేవలేని చేతగాని దద్దమ్మల్లా మారారా? ఇదేందని అడిగితే మాపై మతతత్వ ముద్ర వేస్తారా? అయినా సరే.. బరాబర్ హిందువుల పక్షాన మేం మాట్లాడుతూనే ఉంటాం. ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటాం. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన కొట్లాడింది. కాంగ్రెస్ మోసపూరిత విధానాలకు గుణ పాఠం చెప్పే టైం ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో ఇప్పుడు మీకొచ్చింది. మీకోసం పోరాడుతూ హిందూ భావజాలమున్న బీజేపీకి మద్దతివ్వండి. మీ నిర్ణయం కోసం తెలంగాణ సమాజం ఎదురు చూస్తోంది. మీకోసం కొట్లాడిన బీజేపీ కార్యకర్తలంతా మీ తీర్పు కోసం ఎదురు చూస్తున్నరు. తెలంగాణలో ఏ వర్గమూ సంతోషంగా లేదు. ఎమ్మెల్సీ ఓట్ల కోసం మీ దగ్గరకు వచ్చే కాంగ్రెస్ నేతలను గల్లా పట్ట నిలదీయండి. 4 వేల నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, 5 లక్షల భరోసా కార్డు, మహిళల కు తులం బంగారం, స్కూటీ, నెలకు 2500లు... ఉద్యోగులకు 5 డీఏలు, రెండో పీఆర్సీ, ఓల్డ్ పెన్షన్ స్కీం, జీపీ ఎఫ్‌లో దాచుకున్న పైసలు...రిటైర్డ్ ఉద్యోగుల బెన్ ఫిట్స్ ఏమైనయని నిలదీయండి.

## జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 19 :** జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జరిగింది. యుఐడిఏఐ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ చైతన్యరెడ్డి వర్చువల్‌గా సమావేశం పాల్గొన్నారు. కరీంనగర్‌కు జిల్లాకు సంబంధించి నమోదు పూర్తయిన ఆధార్ గణాంకాలను తెలిపారు. 5 నుండి 15 సంవత్సరాల లోపు వారికి సంబంధించి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన వారి ఆధార్ నమోదుకు సంబంధించి తహసీల్దార్ల లాగిన్‌లో ఉన్న పెండిరగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. పాఠశాల విద్య చదువుతున్న వారి ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్ కోసం పాఠశాలల్లో క్యాంపులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ అనాథ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌లో వచ్చే సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ డైరెక్టర్‌ను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.సబిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డిఈఓ జనార్దన్‌రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, ఈ జిల్లా మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఏఎస్ఐకి సన్మానం



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఫిబ్రవరి 19 :** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ తకీఉద్దీన్ ఇటీవలే ఏఆర్ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. బుధవారం జగిత్యాలకు చెందిన సోలార్ వాటర్ ప్లాంట్ అధినేత సయ్యద్ హబీబ్ అహ్మద్ ఆధ్వర్యంలో మౌలానా ముస్తాక్ అహ్మద్ పూలమాల,శాలువాతో సన్మానించారు. రాబోయే కాలంలో ప్రజలకు మరిన్ని సేవలు అందించి భవిష్యత్ లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఓ షాహిద్ అలీ, జుల్ఫెకర్, అస్గర్ మహమ్మద్ ఖాన్, సయిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ విగ్రహా ఆవిష్కరణ

**చురకలు ప్రతినిధి,ధర్మపురి, ఫిబ్రవరి 19 :** ఛత్రపతి శివాజీ జయంతి శుభ సందర్భంగా ధర్మపురి నియోజక వర్గ పరిధిలో గల పెద్దపల్లి జిల్లాలోని ధర్మారం మండలం లోని పత్తి పాక గ్రామంలో గల స్థానిక వార్డు యందు ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని బుధవారం రోజు మధ్యాహ్నం వేళలో.. ధర్మపురి నియోజక వర్గ శాసన సభ్యుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఎంతో ఘనంగా ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమ నిర్వహణ శుభ సందర్భంగా శివాజీ యూత్ సభ్యులకు పది వేల రూపాయల విరాళం లను వారి చేతుల మీదుగా అందజేశారు. ఇట్టి కార్యక్రమ నిర్వహణ శుభ సంధర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లడుతూ.. మరాఠా యోధుడు, జాతి వీరత్వానికి ప్రతీక అని, ఛత్రపతి శివాజీ మహా రాజ్ జయంతి శుభ సందర్భంగా ఆ మహా యోధుడికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నాం అని, మొఘలుల బారి నుండి భారత దేశాన్ని కాపాడటంలో శివాజీ మహ రాజ్ చేసిన పోరాటం మరువ లేనిది అని, ధైర్య సాహసాలకు ప్రతీకగా శివాజీ నిలిచారు అని, ఆనాడు శివాజీ మహా రాజ్ చెప్పిన స్ఫూర్తి దాయక మైన మాటలు నేటి యువ తరానికి మార్గదర్శణీయమని, ఇంతటి మహ నీయుడి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో నన్ను బాగస్వాముడిని చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా వారికీ తన కృతజ్ఞతలను తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు, రైతులు, యువత, కమిటీ సభ్యులు, నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.